సాక్షి తూర్పుగోదావరి

శనివారం | 25 | జూలై | 2026

మరిడమ్మ దర్శనాలు నిలిపివేత

సామర్లకోట: పెద్దాపురం మరిడమ్మ తల్లి దర్శనాలను శుక్రవారం నిలిపివేశారు. గురువారం రాత్రి ఆలయం వద్ద కుంభం శోభి అనంతరం ఆలయాన్ని మూసి శుక్రవారం దర్శనాలు నిలిపివేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కపిలేశ్వరపురం: అంగరంలో రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. పిల్లంటి మురళీకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలోని శ్రీవుత్సోత్సవం చేశారు.

డెల్టాలకు 14,700 క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు శుక్రవారం 14,700 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 4,900, మధ్య డెల్టాకు 2,800, పశ్చిమ డెల్టాకు 7,000 క్యూసెక్కుల నీటిని వదిలారు. బ్యారేజ్ వద్ద 10.90 అడుగులకు నీటి మట్టం చేరింది.

న్యూస్‌రీల్

శాకంబరిగా ముసలమ్మతల్లి



కడియం: మండలంలోని కడియపులంక గ్రామ దేవత ముసలమ్మతల్లి ఆషాఢ శుక్రవారం సందర్భంగా శాకంబరిగా దర్శనమిచ్చారు. విజయవాడ కనకదుర్గమ్మకు నిత్యం అలంకారం చేసే రమేష్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారి అలంకారం సాగింది. ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

కాటన్ సేవలు చిరస్మరణీయం

జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

కాటన్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు

ధవళేశ్వరం: ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా డెల్టాను ధాన్యాగారంగా మార్చిన సర్ ఆర్థర్ కాటన్ సేవలు చిరస్మరణీయమని ఉమ్మడి తూర్పు గోదావరి జెడ్పీ చైర్మన్, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ జోన్-2 రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విప్పర్తి వేణుగోపాలరావు పేర్కొన్నారు. కాటన్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ధవళేశ్వరం బ్యారేజ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. తీవ్ర క్షామంతో అల్లాడుతున్న ఉభయ గోదావరి జిల్లాలను కాటన్ మహాశయుడు సస్యశ్యామలం చేశారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆగస్టు 8న పలు రైళ్లు రద్దు

రాజమహేంద్రవరం నిడే: సాంకేతిక మరమ్మతుల కారణంగా ఆగస్టు 8వ తేదీన పలు రైళ్లు రాకపోకలను రద్దు చేస్తున్నట్లు అధికారులు శుక్రవారం ప్రకటించారు. విశాఖపట్టం - కాకినాడ పోర్ట్ (17268), కాకినాడ పోర్ట్ - విశాఖపట్టం (17267), విశాఖపట్టం - రాజమహేంద్రవరం (67286), రాజమహేంద్రవరం - విశాఖపట్టం (67285) రైళ్లను రద్దు చేసినట్లు తెలిపారు. ఈ రైళ్లలో రిజర్వేషన్ పొందిన ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

సర్‌దేసిన ఓట్లు 1,80,714!

- 'సర్'కు ముందు జిల్లాలో ఓటర్లు 18,46,723 మంది
- ఓటర్ల నుంచి 16,66,009 ఈఎఫ్‌ల స్వీకరణ
- అర్బన్‌లో భారీగా 52,351 ఓట్ల తగ్గుదల

సాక్షి, రాజమహేంద్రవరం: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) పూర్తయ్యేసరికి జిల్లాలో 1,80,714 ఓట్లు తగ్గిపోయాయి. జూన్ 15న ప్రారంభమైన ఈ ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. జిల్లాలోని 18,46,723 మంది ఓటర్లకు 1,804 మంది బీఎల్‌వోలు ఎన్యూమరేషన్ పత్రాలు (ఈఎఫ్) పంపిణీ చేశారు. ఈ ప్రక్రియ శుక్రవారం సాయంత్రం ముగిసే సమయానికి తిరిగి వచ్చిన 16,66,080 ఈఎఫ్‌లను సిబ్బంది డిజిటలైజేషన్ చేశారు. వాటిలో కొన్నిచోట్ల 2,002 ఓటరు జాబితాలో లేకపోవడంతో నో మ్యాపింగ్ జాబితాలో చేర్చారు. ఈఎఫ్‌లు ఇవ్వని ఓటర్లను అన్ కౌంటబుల్ జాబితా(చనిపోయిన వారు, డబుల్ ఎంట్రీ, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయిన వారు, ఇతర కారణాలతో అందుబాటులో లేనివారు)లో చేర్చేశారు.

అర్బన్‌లో భారీ తగ్గుదల

జిల్లాలోని రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలో భారీగా ఓట్లు తేరా కనిపిస్తోంది. సర్ ప్రారంభానికి ముందు నియోజకవర్గంలో 2,65,721 ఓట్లుండేవి. వారిలో 2,13,372 మంది ఓటర్లు మాత్రమే ఎన్యూమరేషన్ పత్రాల్లో వివరాలు నింపి బీఎల్‌వోలకు ఇచ్చారు. మిగిలిన 52,349 మంది ఈఎఫ్‌లు బీఎల్‌వోలకు అందలేదు. రాజమహేంద్రవరం రూరల్‌లోనూ భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఈ నియోజకవర్గంలో సర్‌కి ముందు 2,73,582 ఓట్లు ఉండగా 2,35,438 మంది మాత్రమే ఈఎఫ్‌లు ఇచ్చారు. మిగిలిన 38,144 మందిని అన్ కౌంటబుల్ జాబితాలో చేర్చారు. ఈ రెండు నియోజకవర్గాల్లో పేద, రోజు కూలీలు ఎక్కువగా ఉంటారని, వారికి ఆధారాన్ని లేక ఈఎఫ్‌లు ఇవ్వకపోవడంతో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అభ్యంతరాలను 31లోగా తెలియజేస్తే సర్ ప్రక్రియ ముగియడంతో ముసాయిదా ఓటరు జాబితాను ఈ నెల 31న ఎన్నికల సంఘం ప్రచురించనుంది. ఆ జాబితాలో ఎవరి ఓట్లైనా లేకపోతే బీఎల్‌వోలను సంప్రదించవచ్చు. ఎక్కడైనా డబుల్ ఎంట్రీ ఓట్లున్నా చనిపోయిన వారి పేర్లు కొత్త జాబితాలోనూ వచ్చిన అభ్యంతరాలను తెలియజేయవచ్చు. వాటన్నింటినీ పరిశీలించి సెప్టెంబర్ 28లోగా పరిశీలిస్తారు. అనంతరం తుది ఓటరు జాబితాను అక్టోబర్ 3న విడుదల చేస్తారు. మరోవైపు 2,002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని వారిని బీఎల్‌వోలు నో మ్యాపింగ్ జాబితాలో చేర్చారు. వీరు మళ్లీ ఎన్నికల సంఘం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డును బీఎల్‌వోకు అందజేయాల్సి ఉంటుంది. అప్పుడే తుది ఓటరు జాబితాలో ఆ ఓట్లన్నీ పేర్లుంటాయి.

సర్ ముగిశాక ఇదీ పరిస్థితి

నియోజకవర్గం	గత ఓటర్లు	వచ్చిన ఈఎఫ్‌లు	రాని ఈఎఫ్‌లు
రాజమహేంద్రవరం అర్బన్	2,65,721	2,13,372	52,349
రాజమహేంద్రవరం రూరల్	2,73,582	2,35,438	38,144
రాజానగరం	2,17,026	2,05,657	11,369
అనపర్తి	2,27,053	2,05,980	21,073
మండపేట	2,21,015	2,04,413	16.602
కొవ్వూరు	1,84,859	1,73,785	11,074
నిడదవోలు	2,13,996	2,00,356	13,640
గోపాలపురం	2,43,471	2,27,008	16,463
మొత్తం ఓటర్లు	18,46,723	16,66,009	1,80,714

సమీకరించని జాబితా ఇదీ...

చనిపోయిన వారు	75,889
డబుల్ ఎంట్రీ	28,375
వలస వెళ్లిపోయిన వారు	49,556
అందుబాటులో లేని వారు	26,894
'సర్'లో తొలగించిన ఓట్లు	1,80,714



అపర భగీరథునికి అవమానం

నివాళులర్పించడంలో అధికారుల అలసత్వం

ధవళేశ్వరం పాత తూర్పు డివిజన్ కార్యాలయం పక్కన ఎండిపోయిన దండలతో కాటన్ విగ్రహం

సర్కులే ఎస్ఈకి కార్యాలయంలో..

ధవళేశ్వరం: ఆనకట్ట నిర్మాణం ద్వారా డెల్టాను ధాన్యాగారంగా మార్చిన అపర భగీరథుడు సర్ ఆర్థర్ కాటన్‌కు సీటీపారంపరుడు అధికారులు విస్మరించడం శోచనీయం. ఆయన వర్ధంతి సందర్భంగా కనీసం ఆయన విగ్రహానికి పూలమాల వేసేవారే కరువయ్యారు. గత మే నెలలో జయంతి సందర్భంగా కాటన్ మహాశయుని విగ్రహానికి వేసిన పూలమాలలను నేటికీ తీయకపోవడం బాధాకరం. స్థానిక ఎస్ఈ కార్యాలయం ఎదురుగా పాత తూర్పు డివిజన్ కార్యాలయం పక్కన ఉన్న కాటన్ విగ్రహం వద్ద సైరం ఐదే పరిస్థితి. ఆయన విగ్రహం ఉన్న ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయినా కనీసం తొలగించే వారు లేకపోవడం గమనార్హం.

యువత సమస్యలపై 28న నిరసన ర్యాలీలు

వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా



రాజమహేంద్రవరం నిడే: విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలపై ఈ నెల 28న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అధ్వానాల ఆదేశాల మేరకు యువజన, విద్యార్థి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీతో లక్షల మంది విద్యార్థుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణతో పారదర్శకమైన విచారణ చేయించాలని, ఈ ఘటనకు బాధ్యులైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చిదుపరి చేయాలని, డీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు నిరసన ర్యాలీల్లో పాల్గొనాలని రాజా కోరారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

- 241 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం
- జీఆర్పీ డీఎస్పీ ప్రమోద్

రాజమహేంద్రవరం నిడే: రైళ్లలో దోపిలకు పాల్పడుతున్న పశ్చిమ బెంగాల్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను బధుగురిని అరెస్ట్ చేసి వారి నుంచి 241 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక జీఆర్పీ డీఎస్పీ కె.ప్రమోద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్, జూలై నెలల్లో నమోదైన రెండు హ్యాండ్‌బ్యాగ్ దోపిడీ కేసులతో దర్యాప్తు జరుపగిరం వారి నేపథ్యం ఆధారంగా పట్టుకున్నట్లు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగలను చూపిస్తున్న జీఆర్పీ సిబ్బంది

రాఖీ కట్టి వెతతామన్నారు

హైదరాబాద్‌కు శివారాల తరుగు ప్రయాణం నిమిత్తం టిక్కెట్లు తీసుకున్న సేవద్యంలో తమ చెల్లెళ్లతో రాఖీలు కట్టించుకుని వెతతామని తన అక్కల కుమారులు చెప్పినట్లు కాలాదాసు రాజ కుమారి (నాలుగో కుమార్తె) కన్నీంటి వర్యంత మైంది. వారందరూ కాలువకు వెళ్లిన తర్వాత తాను తన చిన్న కుమార్తెకు చెవి పోగులు కుట్టించాలని బైక్ తీసుకుని రమ్మని పలువురు మార్వు పోన్ చేశానని తెలిపింది. అయితే ఫోన్‌సు వారితో పాటు వెళ్లిన తన పెద్ద కుమార్తెకు అచ్చేసి వారు స్నానానికి వెళ్లారని ఆవేదన వ్యక్తం చేసింది.

ఆశలన్నీ జల సమాధి

- కాలువలో స్నానానికి వెళ్లి ముగ్గురు చిన్నారుల మృతి
- వీరందరూ అక్కాచెల్లెళ్ల పిల్లలే
- తాతయ్య సంవత్సరీకానికి రాక
- తెల్లవారితే హైదరాబాద్‌కు బయలుదేరేవారే..
- ఇంతలో కాటేసిన మృత్యువు
- మూడు కుటుంబాలకు తీరని శోకం

రోలిప్పన్న పిల్లల తల్లులు



బొక్కే వీరేంద్ర, వేమన వల్లత పావని, కనికెళ్ల రంజత్ కుమార్ మృతదేహాలు

రామచంద్రపురం రూరల్: కాలువలో స్నానానికి వెళ్లి అన్నాచెల్లెళ్లు (ముగ్గురు) మృత్యువాత పడిన ఘటనతో రామచంద్రపురం మండలం వెంచంపాలెంలో శుక్రవారం పెను విషాదం చోటు చేసుకుంది. కాలువలో స్నానం చేయాలన్న ఆ చిన్నారుల సరదా ముగ్గురు తల్లులకు గర్భశోకం మిగిల్చింది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన పోతాల మధు సాల్మన్ రాజు, శాంతకుమారి దంపతులకు నలుగురు కుమార్తెలు. ఏడాది క్రితం మధు సాల్మన్ రాజు మృతి చెందడంతో గురువారం హైదరాబాద్‌లో ఉపాధి నిమిత్తం ఉంటున్న ముగ్గురు కుమార్తెలు, రావులపాలెం సమీపంలోని తాతమూరి వద్ద ఉంటున్న నాలుగో కుమార్తె తమ పిల్లలతో సహా వెంచంపాలెం గ్రామానికి వచ్చి కార్యక్రమం నిర్వహించుకున్నారు.

ఒకరిని కాపాడబోయి మరొకరు..

హైదరాబాద్ చందానగర్‌లో ఉంటున్న ముగ్గురు కుమార్తెలు, వారి పిల్లలు శనివారం తిరుగు ప్రయాణానికి టిక్కెట్లు బుక్ చేసుకున్నారు. శుక్రవారం కాకినాడ బీచ్‌కు, కోరంగి అభయారణ్యానికి వెళదామని అనుకున్నారు. కానీ వెళ్లకోవడంతో సాయంత్రం పెద్ద కుమార్తె భర్కీళ్ల లత తన కుమారుడు వీరేంద్ర (18) మరో ఆరుగురు దిన్నారులను బైక్‌పై ఎక్కించుకుని సమీపంలోని వెంకటాయపాలెం ఆశ్రమానికి వెళ్లారు. అక్కడ మంత్ర శక్తి ఉన్నట్లు తెలిసి ఆ ఆశ్రమం వద్ద ఆగి ఉన్న ఆటోలో ఆశ్రమానికి వెళ్లారు. ఆశ్రమం ఆవరణలో ఉన్న పెద్ద చెరువు వద్ద ఆడుకుంటూ ఒకరి తరువాత ఒకరు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయారు. ఈ విషయాన్ని గమనించిన వీరేంద్ర ఈత రాకపోయినా వారిని కాపాడబోయి నీటిలో మునిగిపోయాడు. ఆ సమయంలో ఆశ్రమం వద్ద ఉన్న కొందరు వారిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయింది. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయిన తల్లి తీవ్ర శోకంలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన చిన్నారులు వీరేంద్ర, వేమన వల్లత పావని, కనికెళ్ల రంజత్ కుమార్ మృతదేహాలు వెలికి తీశారు. రాష్ట్ర ఫారెస్ట్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ ఎంపీ విప్పర్తి సుభాష్‌చంద్రబోస్ సంఘటనా స్థలానికి వచ్చి బాధితులకు ఆదుకాగ నిలిచారు.

పేద కుటుంబాలవి..

- పెద్ద కుమార్తె భర్కీళ్ల లత, గనిరాజు దంపతులది వనలపూడి. భర్త కర్జాటకలో వెల్డింగ్ పని నిమిత్తం ఉంటుండగా ఆత తన తల్లి శాంతకుమారితో కలసి హైదరాబాద్ చందానగర్‌లో ఇళ్లలో పని చేసుకుంటూ కుమారుడు, కుమార్తెతో కలసి జీవిస్తోంది. వీరికి ఇంచివచ్చిన కుమారుడిని పోగొట్టుకుని కన్నీరుమున్నీరు అవుతోంది.
- రెండో కుమార్తె కనికెళ్ల కాంతి లత, సత్యనారాయణ దంపతులది అంగర గ్రామం. హైదరాబాద్‌లో వాచ్‌మన్‌గా పనిచేసుకుంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఈ ప్రమాదంలో పెద్ద కుమారుడిని పోగొట్టుకున్నారు.
- మూడో కుమార్తె వేమన మంజు ప్రియ, భర్త ఆనంద కుమార్‌లది అంగర సమీపంలోని పడమర ఖండిగ్రామం. ఆనంద కుమార్ చనిపోవడంతో మంజు ప్రియ హైదరాబాద్ చందానగర్‌లో ఇళ్లలో పనిచేసుకుంటూ తన కుమారుడు, కుమార్తె లతో జీవిస్తోంది. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయింది.
- నాలుగో కుమార్తె కనికెళ్ల కాంతి కుమారి, సత్యనారాయణ దంపతులది అంగర. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఈ ప్రమాదంలో కుమారుడిని పోగొట్టుకుని కన్నీరుమున్నీరు అవుతోంది.

మృతదేహాలు వెలికితీత

ఆర్డీఓ సరళాదేవి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, సీఐ ఎం. వెంకట నారాయణ, ఫ్రాక్షనల్ ఎస్సై ఎం.లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ఫైర్ బర్స్ సెక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది గోతాలు ఎక్కించుకుని సమీపంలోని వెంకటాయపాలెం ఆశ్రమానికి వెళ్లారు. అక్కడ మంత్ర శక్తి ఉన్నట్లు తెలిసి ఆ ఆశ్రమం వద్ద ఆగి ఉన్న ఆటోలో ఆశ్రమానికి వెళ్లారు. ఆశ్రమం ఆవరణలో ఉన్న పెద్ద చెరువు వద్ద ఆడుకుంటూ ఒకరి తరువాత ఒకరు ప్రమాదవశాత్తు నీటిలో పడిపోయారు. ఈ విషయాన్ని గమనించిన వీరేంద్ర ఈత రాకపోయినా వారిని కాపాడబోయి నీటిలో మునిగిపోయాడు. ఆ సమయంలో ఆశ్రమం వద్ద ఉన్న కొందరు వారిని కాపాడి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆ చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయింది. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయిన తల్లి తీవ్ర శోకంలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన చిన్నారులు వీరేంద్ర, వేమన వల్లత పావని, కనికెళ్ల రంజత్ కుమార్ మృతదేహాలు వెలికి తీశారు. రాష్ట్ర ఫారెస్ట్ శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, మాజీ ఎంపీ విప్పర్తి సుభాష్‌చంద్రబోస్ సంఘటనా స్థలానికి వచ్చి బాధితులకు ఆదుకాగ నిలిచారు.

పేద కుటుంబాలవి..

- పెద్ద కుమార్తె భర్కీళ్ల లత, గనిరాజు దంపతులది వనలపూడి. భర్త కర్జాటకలో వెల్డింగ్ పని నిమిత్తం ఉంటుండగా ఆత తన తల్లి శాంతకుమారితో కలసి హైదరాబాద్ చందానగర్‌లో ఇళ్లలో పని చేసుకుంటూ కుమారుడు, కుమార్తెతో కలసి జీవిస్తోంది. వీరికి ఇంచివచ్చిన కుమారుడిని పోగొట్టుకుని కన్నీరుమున్నీరు అవుతోంది.
- రెండో కుమార్తె కనికెళ్ల కాంతి లత, సత్యనారాయణ దంపతులది అంగర గ్రామం. హైదరాబాద్‌లో వాచ్‌మన్‌గా పనిచేసుకుంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఈ ప్రమాదంలో పెద్ద కుమారుడిని పోగొట్టుకున్నారు.
- మూడో కుమార్తె వేమన మంజు ప్రియ, భర్త ఆనంద కుమార్‌లది అంగర సమీపంలోని పడమర ఖండిగ్రామం. ఆనంద కుమార్ చనిపోవడంతో మంజు ప్రియ హైదరాబాద్ చందానగర్‌లో ఇళ్లలో పనిచేసుకుంటూ తన కుమారుడు, కుమార్తె లతో జీవిస్తోంది. ఈ ప్రమాదంలో కుమార్తెను కోల్పోయింది.

శ్రీహరి శయనం.. భక్తులకు అభయం

నేడు తొలి ఏకాదశి పూజలు

దార్లరాజమండ్రి: ఆషాఢంలో వచ్చే తొలి ఏకాదశిని పురస్కరించుకుని స్థానిక దార్లరా తిరుమల దివ్య వెంకన్న ఆలయంలో శనివారం విశేషమైన పూజలు నిర్వహణకు ఆలయ సిబ్బంది శుక్రవారం ఏర్పాట్లు చేశారు. ఈ రోజు నుంచి నాలుగు నెలల పాటు విష్ణుమూర్తి పాలకడలిపై నిద్రిస్తారు. ఈ నాలుగు నెలల కాలాన్ని చాతుర్మాసం అంటారు. ఏడాదిలో వచ్చే 24 ఏకాదశులలో శనివారం వచ్చిన తొలి ఏకాదశి. ఈ రోజు ఉపవాసం ఉంటే విష్ణుమూర్తి అనుగ్రహం తప్పక లభిస్తుందని దేవ స్థానం ఆగమ పండితుడు సుందరాంశ శ్రీనివాసాచార్యులు తెలిపారు.

ప్రాణం తీసిన పాల వ్యాన్



రమణ (ఫైల్)

దేవరపల్లి: మండలం బుదవరం వద్ద 16వ నంబర్ జాతీయ రహదారిపై పాల వ్యాన్ ఢీకొని ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని నంగాయగూడేనికి చెందిన కవురు రమణ (22), జాతీగ జయరామ్ కలిసి మొబైల్ ఫోన్ కొనుగోలుకు బయలు వారం రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి వస్తుండగా మెనక కనిపించిన పాల వ్యాన్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కవురు రమణ అక్కడికక్కడే మృతి చెందగా, జాతీగ జయరామ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వెంకట రమణ బిజయవాడలో ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, రోల్ నెం.26-15-150, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, చెంగలరావుపేట, పెద్దాపురం పట్టణం-530001, జి.టి.రోడ్, ఫోన్ నెంబర్: 0891-2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank.in

APPENDIX-IV-A [See Proviso to Rule 8 (6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 (6) ప్రొవిజన్‌తో చదవ సెక్యూరిటైజేషన్ & రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) ఆధీన్యత ఆధారితంగా **హామీదారులకు** స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులను దిగువ తెలిపిన బుజ్జగింపుకు/నష్ట-బుజ్జగింపుకు/తనఖాదారు/హామీదారుల నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావలిసిన బకాయి రాసిన తేదీనాటికి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "అక్కడ ఏమి ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేదీ.11.08.2026 న వ్రాయబడిన ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు దాని న్యాయవాదులు దిగువ వివరించిన బుజ్జగింపుకు / నష్ట-బుజ్జగింపుకు / తనఖాదారు / హామీదారులకు ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయబడ్డాయి. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు ఆమరదమదనిపిన ధరావతు దిగువ వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 11.08.2026, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు

(అమ్మకం మరగేసేవరకు ప్రతి 10 నిమిషములు పొడిగింపుతో అవధితో పొడిగింపబడును)

ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం వివరాలకై / వివిధమైన https://baanknet.com లాగిన్ సర్టిఫికేటులకు.

బుజ్జగింపు/నష్ట/లు : (1) M/s. శ్రీ వరలక్ష్మి లిక్విడిటీస్, ప్రొపైటర్ : శ్రీ కరుమూరి సురేష్, పాట్ నెం.194, MGNC కాంప్లెక్స్, న్యాయపతి గ్రామం, మండపేట మండలం, కోనసీమ జిల్లా-533341. (2) శ్రీ కరుమూరి సురేష్ (ప్రొపైటర్), తండ్రి : సుబ్బారావు, డి.నెం.1-63/3, 4వ క్రాస్, న్యాయపతి గ్రామం లే అవుట్, మండపేట మండలం, దా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (3) శ్రీ కరుమూరి సురేష్ (ప్రొపైటర్), తండ్రి : సుబ్బారావు, డి.నెం.7-234, బంగారయ్య కాలనీ, వేదులపల్లి గ్రామం, దా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. హామీదారుడు : (1) శ్రీ దుండుమారి శ్రీహరి రావు, తండ్రి : లేటు దీనారావు, కేతరిన గ్రామం, మండపేట మండలం, దా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (2) శ్రీమతి దుండుమారి వరలక్ష్మి, భర్త : దుండుమారి శ్రీహరి రావు, కేతరిన గ్రామం, మండపేట మండలం, దా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా-533341. (3) శ్రీ కొట్టు వెంకటేశ్వర్లు, తండ్రి: బీర్రాజు, డి.నెం.2-156, కాపవరం గ్రామం, తొత్తలమూరు మండలం, భీమవరం తాలూకా జిల్లా-533342.

బకాయి మొత్తం : తేది.30.06.2026 నాటికి రూ. 13,86,771.00 (అక్షరాల పదమూడు లక్షల యనభై ఆరు వేల ఏడు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) [M/s. శ్రీ వరలక్ష్మి లిక్విడిటీస్] కొరకు రూ. 1,47,575.00 మరియు శ్రీ కరుమూరి సురేష్ పేరున ఉన్న హోల్డింగ్ లోన్ కొరకు రూ. 12,39,196.00] + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.

అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు

దా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, వ్యాసరాయి గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ నెం.10/1, 4వ క్లాస్, పాత వార్డ్ నెం.1-50, కొత్త వార్డ్ నెం.4-63/3 నందు విస్తీర్ణం 146.00 చ॥గ॥లులోగల RCC రెసిడెన్షియల్ భవనం శ్రీ కరుమూరి సురేష్ గారికి చెందినది. హద్దులు: తూర్పు:శ్రీయత్ బాబ్రిన్ సుబ్బలక్ష్మి గారి ఆస్తి, పడమర: రాగి, ఉత్తరం:శ్రీయత్ శ్రీనివాస రావుగారి ఆస్తి, దక్షిణం: ఉమ్మడి దారి. గమనిక: ఈ ఆస్తి శ్రీ కరుమూరి సురేష్ గారి పేరు మీద రేనుకున్న హోల్డ్ లోన్ కొరకు కూడా తనఖా ఉంచబడినది.

రిజర్వు ధర: రూ. 26,50,000/- ధరావతు రాయము: రూ. 2,65,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 27,000/-

బిడ్‌లను సమర్పించే ముందు మరియు ఇ-వేలం అమ్మకపు ప్రక్రియలలో పాల్గొనే ముందు, వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు కొనుగోలు సర్టిఫికేట్ ప్రొపైటర్ వెబ్‌సైట్: https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: https://www.unionbankofindia.bank.in/auction-property-auction-property.aspx లను పూర్తుగా పరిశీలించాలని విజ్ఞప్తిను సూచించడమైనది. ఆస్తిని బుజ్జగింపుకు తెలిస